

12973

కృతజ్ఞత



సాలూరు రాజాగారి దయాపూర్వకముగు నాజ్ఞ శిరసావహించి, పారమ్మ కొండపైనున్న పార్వతీ మహాదేవి యాత్రోత్సవము జరిపించుచున్న మే మందరము నటుండక మాలో నీయుత్సవమునకు నత్యంతాయాసమును బొంది యేకనిష్ఠతోఁ బని
సేయు, (1) గ. సత్తెప్ప, (2) కెం. సన్యాసిరాజు, 2
(3) తత్సోదరులు, (4) కా. రామయ్య మున్నగు వారికి కృతజ్ఞులు.

ఇట్లు,

భక్తులు-సాలూరు. 3.

ఆంధ్రి.

భాషామాత్ర మాసపత్రిక. చందా సం॥కు రు. 3-4-0. పరిశోధనా ఫలితములతో నిండి యుండును. ఆంధ్రి వ్యాకరణ చర్చలు, తేన వేదాంగముల చర్చలు, వేదాంతశాస్త్ర రహస్యములు, మున్నగునవి ప్రకటింపఁబడును. ఉదారులు తోడ్పడుఁడు. ముద్రాయంత్రమును దానపూర్వకముగ నిచ్చు నుపకారముచేయుదాత యెందేని లభించునా! —

ఆంధ్రి-మహాకవి, కృష్ణరాయశాస్త్రి,
సాలూరు, విశాఖపట్నంజిల్లా.

— ఆర్ష విద్యాలయము —

పరిశోధనా పద్ధతులతో విద్య నేర్పుచున్నాము. ఏ వర్గమువారైనను గురుకులావాసాచారమునఁ జదువఁ దలంచువారికి ఉచితముగ నేర్పుదుము.

ఆర్షవిద్యాలయము, సాలూరు.

—శ్రీ భావనానంద స్వాములవారు—

సకల పిశాచవ్యాధులను బోఁగొట్టి సంతాన ప్రాప్తియగునట్లు బంధముల నిత్తురు. మహార్ఘ్యలు, మున్నగు మనోరోగముల నివారింపఁగలరు.

శ్రీభావానంద స్వాములవారు,
గౌతమాశ్రమము,

— — (B.N.R.) [illegible]

శ్రీరస్తు.

పారమతల్లి శతకము.

క॥ శ్రీ సాలూరు పురంబున।
భాసిలు జనమెల్లబుణ్య వర్గముగదయం।
దాసేతువుఁ జేర్కొనఁగను।
వాసిగఁగావింప వమ్మ పారమ్మ తల్లీ॥ 1.

క॥ కావే తల్లివి జగతికి।
రావే నీభక్తకోటి రక్షణసేయన్।
బోవే కష్టము లెల్లను।
భావేతరమేల మాకుఁ బారమతల్లీ॥ 2

క॥ నిన్నుంగొల్చిన గుణనిధి।
చెన్నారఁడె తట్టికోట సిరియై కవియై।
విన్నారము నీమహిమలఁ।
బన్నగ మముఁగావవమ్మ పారమతల్లీ॥ 3.

క॥ నీవున్న కొండ నుండిన।
దేవస్థు నిత్యదీప్తి నెసఁగుటఁగాదే।
పూవులఁ బిందెలఁ గాయల।
భావుకమై తోఁటలుండఁ బారమ తల్లీ॥ 4.

క॥ జనులంగావఁ దలంచియుఁ।
జనునే యిట్లింతదుర్గ సరణినినుండన్।
మనము పరీక్షింపఁగనీ।
పని గావించితొ వచింపు పారమ తల్లీ॥ 5.

క॥ తెలియక యిన్ని దినంబులు।
లలితా నీయుత్సవంబు లంతిగనెంచక।
గలిగిన తప్పు క్షమించుము।
ఫలిత సమస్తార్థసార పారమ తల్లీ॥ 6.

క॥ ఉండితి వీకొండ నెపుడో।
యండంగను వారిఁగావ నరయుచునాఁగా।
కుండిన నేఁడీ కోర్కెలు।
పండునె నిను నెఱిఁగినంతఁ బారమతల్లీ॥ 7.

క॥ కవి యయ్యెంగని నంతనె।
భువినొక భక్తుండు నిన్నుఁబూజల యాత్రో।
త్సవములఁ గొల్చిన యతఁడౌఁ।
బవిధారి సమానభోగి పారమ తల్లీ॥ 8.

క॥ తనయుల తప్పు లవన్నియు।
జనకులు మన్నించికాచు చక్కని మమ్మున్।
గనికరమున రక్షింపుము।
వనటలఁ బోకార్చియెపుడు పారమ తల్లీ॥ 9.

క॥ సాలూర సనాఁ బ్రాలే।
యాలయ మీఁకొండమెన్న నగుఁగైలాసం।
బీ లాలిత్యము స్వాశ్రిత।
పాలన విఖ్యాత రీతి పారమ తల్లీ॥ 10.

క॥ శక్తులు గలదాన వటం।
చుక్తులఁ బొగడంగనేల యొప్పదు గాదే।
శక్తులకు శక్తివై నీ।
భక్తుల పరిపాటిఁబాగడు పారమ తల్లీ॥ 11.

క॥ కలకల కూజితములఁ బ
ట్టులు గలపెందోఁటలెల్లఁ గుధరతనూజా!
కలితోద్యాన వనంబులు
వల్లనై యొప్పారునందుఁ బారమ తల్లీ॥ 12.

క॥ ఒడికముతో నినుఁగనఁ బె
న్నడకల నగచాట్లఁబడియు నయనానందం
బిడు నీ రూపరయఁగ నే
ర్పడ విక దుర్గయని యనరె పారమతల్లీ॥ 13.

క॥ నీ యాశ్రిత శంకలెడలఁ
జేయందగు రీతి నున్న చెలువిది గాదే
వేయుం జేతుల బోధో
పాయంబన నందుదీవు పారమ తల్లీ॥ 14.

క॥ చూడఁగ వచ్చిన దుర్గవు
వేడఁగఁ గల్పావసీజ విఖ్యాతివి కొం
డాడఁగ సహస్రహస్తవు
పాడగ నట రాజసతివి పారమ తల్లీ॥ 15.

క॥ నీ వెలసిన రూపంబది
భూవలయంబున నభూత పూర్వంబగునో
దేవీ శేషాహికినే
భావింపఁ గొలందిగాదు పారమ తల్లీ॥ 16.

క॥ ఎక్కంజిక్కగు నిక్కయు
మ్రొక్కంగడుఁ గూర్చుపూన్నిముందల మగనిం
జక్కఁగఁ దాల్చుటయగు నీ
ఫక్కి యపూర్వంబుగాదె పారమ తల్లీ॥ 17.

క॥ వనదుర్గవు నీవనఁబా
వనదుర్గవు నీవునిత్య వశభర్గవు సా
ధనవర్గవు సాధుజనా
వన దుర్గాంబవునునీవ పారమతల్లీ॥ 30

క॥ శరదుత్సవములు గాకీ
శరదుత్సవ మొక్కరాత్రి సాగించుటనీ
శిరసునఁగల శంకరుఁగని
పరమార్థము కాఁదె యెల్లెఁ బారమతల్లీ॥ 31

క॥ శివరాత్రియొ నవరాత్రులొ
సవిధేయతఁజేయువారు సాధువులెకదా
నవతేజము భవబీజము
బనరంబదియేల మనకుఁ బారమతల్లీ॥ 32.

క॥ సగుణమెఱుంగక నిర్గుణ
సుగతివిచారంబునేయఁ జొప్పడదను రీ
తిగఁదలపై భర్త వెలయుఁ
బ్రిగతి ప్రకటార్థరూప పారమతల్లీ॥ 33

క॥ శివుఁడర్ధ స్త్రీకుండను
కవిసూక్తుల కన్యభావ కలనము తెలుపన్
శివునిం దలపైనుంతువు
భవుఁడుత్తమ గోచరుండు పారమతల్లీ॥ 34

క॥ నిను దర్శింపఁగ వచ్చిన
జనులందఱుఁజూతురమ్మ సాలూరుపురీ
జనతా భజనాఢ్య శివ
ధ్వని మోహిత భక్తజగతి పారమతల్లీ॥ 35.

క॥ పాండవుల పంచదాటిన
నిండుగ నమృతంబువంటి నీరముగల చె
ర్వొండును గమనాయాసము
పండువుగా మార్తువనుచు పారమతల్లీ॥

క॥ పిమ్మటఁ గల మాలచఱియ
పిమ్మట యేయెక్కఁజూచు వీరుల కేనిన్
దిమ్మ గురిమ్మోత్తియు నా
బమ్మకు నోరుమాటలేల పారమతల్లీ॥

క॥ ఆమాలచఱియ నెక్కఁగ
క్షేమంబుగ మెట్లుగూర్పఁ జిత్తముగలవాఁ
డేమాన్యుఁడో సామాన్యుఁడో
ప్రామాణికుఁడౌను గాదె పారమతల్లీ॥

క॥ చల్లని గాలులు వీవఁగ
నెల్లెడల మనోజ్ఞరీతి నీలలఁబఱుల్
గొల్లలు గాఁబాఱుటరసి
పల్లఱపులు మానకున్నె పారమతల్లీ॥

క॥ వెదురుపొదల పొందికలున్
జెదరని చెల్లెల్లఁగల్గు చీఁకటితోఁటల్
గుదురై కను విటుఁడే నీ
పదసాన్నిధ్యంబు మెచ్చఁ బారమతల్లీ॥

క॥ కోరికలందీర్చననెడు
పేరదితగుఁగాక గొప్పవింతయెకాదే
కోరని యోగికిఁ గోర్కెల
పారము నినుఁజూచునేనిఁ బారమతల్లీ॥

క॥ సంతానము లేదని నీ
చెంతకు నరుదెంచువారిఁ జేయుదువఁట స
త్సంతానవంతులుగ నే
వంతలు లేకుండఁజేసి పారమతల్లీ॥ 42.

క॥ వచ్చిన వా రరయంగల
రచ్చముగా వంశవృద్ధి యఖిలశ్రీలున్
బొచ్చెము లేదని తెల్పును
బచ్చనెదురు బిల్వతరువుఁ బారమతల్లీ॥ 43

క॥ శ్రితపాలన నీలాలన
మతిశయమీదివ్యరూప మదిగాదన లేఁ
డితరుఁడు సహస్రధారాశయ
వతివో లలనామతల్లి పారమతల్లీ॥ 44.

క॥ నీవున్నదిక్కె కైలాసము
నీవిచ్చినదే వరంబు నినుఁగనుదినమే
పావన శివదిన మమలిన
భావార్చిత పాదయుగ్మ పారమతల్లీ॥ 45.

క॥ పామరమును నదిత్రోయక
నీమంకలపోసితేమొ నీదగునామం
బామొయి సున్నది శబ్ద
పారిపూర్ణ్యముగానిదెట్లు పారమతల్లీ॥ 46.

క॥ భారత భూమింగలవా
రేరును బామరులుగా రహీనవివేకుల్
గా రే పామరునెఱుఁగవు
పారసు పారిహ్యగమ్య పారమతల్లీ॥ 47.

క॥ కట్టినదంతయు ఖద్దరు
మెట్టిన దంతయును బుణ్యమేదిని తలఁపం
దట్టిన దంతయు స్వత్వము
పట్టినఁ బరతంత్రుఁడగునె పారమతల్లీ॥ 48.

క॥ కల్లుందాగవక పరభా
షోల్లాసము నొందఁబోక యుదయాశ్రియ మా
గ్గోల్లసితుండగు నెడనా
పల్లవమును లేదు లేదు పారమవల్లీ॥ 49.

క. అందఱు నాంగ్లుల మాదిరి
సుందర దేశీయవేష శోభా పరమా
నందము నొందక కుందిన
పందలకే నేమియందుఁ బారమతల్లీ. 50.

క॥ నాయందే పగిదని దే
శీయాంశుల సంప్రదాయ సిద్ధ శ్రీలో
పాయయనుండునో యట్లే
పాయని దయఁజేయవమ్మ పారమతల్లీ॥ 51.

క॥ సాజంబై నరమాతృల
రాజన్మాంతరము నుండు నాతోన్మద్ధరణం
బేజడుఁడు గాదను సతఁడ
భాజనుఁడుగదా తలంపఁ బారమతల్లీ॥ 52.

క॥ పెదబలి యారకులంబున
నుదితుఁడు సన్యాసిరాజహోయనగా నీ
పదసేవారతుఁడగు నే
పదవికిఁ దగియుండగలఁడొ పారమతల్లీ॥ 53.

క॥ సన్న్యాసిరాజ సోదర
ధన్యుఁడు సోముండగుటను ద్దగ సేవించున్
మాన్యులు సోదరులిద్దఱు
వన్యస్థలిఁ జేసిరూరు పారమతల్లీ॥ 54.

క॥ అలకాయిత సద్వంశ్యుఁడు
వెలయఁగనీ సేవఁజేయు విసువక యా య
ప్పల నరసింహాఁడు వానిన్
ఫలిత మనోరథుఁజేయు పారమతల్లీ॥ 55.

క॥ అనుదినమును నీసేవలఁ
గినియఁడు గండేరిటి జానకీ రాముఁడత
డిపవుల మర్యాదకు నీ
పనిగావించుట నిజంబు పారమతల్లీ॥ 56.

క॥ భూదేవిని సపర్యలు
గాడన కేవేళఁ గొల్చు కరణిగ నీదు
గ్గాదేవి సనాథఁ గొలువ
వాదాడని యేడ్డురుండు పారమతల్లీ॥ 57.

క॥ సత్తైవ గావించుపనులు
బత్తికి ముత్తికిని మంచిబాటని యొప్పం
జిత్తమున నొక్కఁడఖిల వి
పత్తులఁ బోఁదోలు లీలఁ బారమతల్లీ॥ 58.

క॥ అతఁడే వాసి పలీకుల
వితతాంబుధి పూర్ణచంద్ర విఖ్యాతుండు
న్నతమతి యప్పన నాముఁడు
పతిత జనోద్ధరణరూప పారమతల్లీ॥ 59.

క॥ ఈయీ నామంబులవా
రాయాపను లెల్లఁజేసి యలరినవారల్
నీ యసదృశ కరుణాఢ్యులు
వాయని దయఁగావవమ్మ పారమతల్లీ॥ 60.

క॥ కమలాసన విమలాసన
కమనీయశమ పరిధాన కాంతుల గిరిఁగల్
రమణీమణి వెదఁజల్లుచు
భ్రమలన్నిటి వీటిఁబుచ్చు పారమతల్లీ॥ 61.

క॥ పలగొను వారిని సుస్థిర
బలముగఁగాపాడ నేని భయమేలని తె
ల్పు లలిఁబూర్ణ సమాధిక
బలుఁశీవిని నుండుదమ్మ పారమతల్లీ॥ 62.

క॥ సాయుధ వాశ్రితవిఘ్నని
కాయము నాశంబుసేయఁ గంభీరకృపా
త్యాయత కటాక్షమాలా
వ్యాయ విశేషవినియోగ పారమతల్లీ॥ 63.

క. వినవే నిను వర్ణింపఁగఁ
జనవే యగునైనఁబల్కు సాధనమగునే
కనవే భావము దీనా
వనవేషామలకటాక్ష పారమ తల్లీ. 64.

క. ఎదురై గల కూపమునే
బెదురైనను లేకచూచు బెడఁగర్థము సే
యుదు రైన సనాశనమని
పదురైవ్రలఁ బాపుకొందు పారమతల్లీ 65.

క. కొదు కేటికి నినుఁ బొగడఁగ
ముదు కేటికి నూత్న భావ ముగ్ధునిఁ జేయున్
మెదు కేటికి నెనరుండక
బ్రదు కేటికి నిన్నుఁ దెగడి పారమతల్లీ. 66.

క. పోరంబోకులఁ బోలిన
వారిని సరిదిద్ది సత్యవంతులఁ జేయన్
భారము నీదే కరుణా
-పార మహాంభోధిరూప పారమతల్లీ. 67

క. తప్పుల కుప్పలఁ జేసియుఁ
దప్పని నొప్పని జడులను దగవునఁ దల్లీ
తిప్పుము నయమార్గమునం
బప్పల మొప్పలను మార్చి పారమతల్లీ. 68

క. ఏదెట్టులైనను దమ ద
బ్బే దైవమనుచుఁ జరించు హీనులనే నిఁక
గాదనక శీలవతి సం
పాదింపఁగఁ జేయవమ్మ పారమతల్లీ॥ 69.

క. వేదాంతంబని తెలియని
వాదంబుల బొక్కికుండ భంగిని గూయం
గా దయ వానిని మార్చుము
వాదార్థ విచారుగాఁగఁ బారమతల్లీ॥ 70.

క. ఎందే జ్ఞానులఁ జూచియు
నిందల గావింపఁదలఁచు నీచులకెల్లన్
డెందములు బాగుపఱుపుము
వందన శతమందికొమ్ము పారమ తల్లీ॥ 71.

క. ఎవఁడే వృద్ధికి రాఁగా
నవలోకింపఁగనులేని యధమాంధుని నీ
నవతేజమునించి విమల
భవ కారుణ్యమును జూపు పారమ తల్లీ॥ 72.

క. తన కావించిన దంతయు
ఘనకార్యమె యంచునెంచు కలుషాహంకా
రుని నిర్మల భావునిగాఁ
బనివూని యొనర్పవమ్మ పారమ తల్లీ॥ 73.

క. ధనమే పావనమను దు
ర్జనులం జేరంగనీకు శాస్త్రజ్ఞ నికే
శునిఁ గావఁగలేవే పా
వని ననదుర్గాంబ నీవు పారమతల్లీ॥ 74.

క. జాతుల నాల్గింటను గల
బూ[illegible] వృత్తి
స్త్రీ[illegible] జేయంగఁదగవె
ప్రా[illegible] పారమతల్లీ॥ 75.

క. బాపల దాతలుగాఁగన్
భూపుల నిజధర్మపరులఁ బొరి వైశ్యులఁ జా
త్రాపాత్ర వివేకులుగా
బాపురె కావింపలేవె పారమతల్లీ॥ 76.

క. శూద్రుల విప్రాదిజనా
ళుద్రి సుఖస్థితికి దేశశోభనదేవో
న్నిద్రుల నిర్వైరగతిన్
భద్రము గావింపలేవె పారమతల్లీ॥ 77

క. తెలియక యున్నను దెలిసిన
లలియూపించుటకు నెంచు లాహిరి వానిన్
గొలఁది వివేకిగఁ జేయవె
వల దాగర్వమని చెప్పి పారమతల్లీ॥ 78.

క. కవులుం బండితులుం దను
సవునసి చూడఁగవచ్చు నవ్వును శవమై
యనలేపముతోఁగను నా
బనినీనిఁగుదుర్చ లేవె పారమతల్లీ. 79.

క. అందఱ యెడ సౌకర్యము
విందుగఁ జూపించు నిత్య విమలవిశాలా
స్పందదయాంచితచిత్తము
నంతెతగుణ యిమ్మమాకుఁ బారమతల్లీ.80

క. పారమ మరపాదపమో
దారతగలయమ్మ కోర్కెతఁగఁదీర్చుటయే
దీ రహిదాత కొసంగఁగ
భారమె పారమ కపార పారమతల్లీ. 81.

క. దండము లమ్మా పారమ
కొండయె యిల్లైనవాఁడ కొమరుని తండ్రి
ఉండిన వారందఱు నీ
పంపువు గనుచుండ్రిగాక పారమ తల్లీ. 82.

క. స్థిరభక్తి నిన్నుఁ గొలుతుము
ధరఁగల జంతువులకెల్లఁ దగుసుఖమొదవన్
గరుణింపు మటంచును నా
పరమార్థము నీవ్రశంస పారమతల్లీ. 83.

క. అందము లగునీకందము
లందఱుఁ జదువంగనాకు నగునది పదివేల్
గుందిన కొంకుల మూలుగు
పండకు మాయమ్మ చెప్పు పారమతల్లి. 84.

క॥ పై పైఁ బూఁతలబూతుల
మాపన్న రహస్యమెఱుఁగ రూపింపవె నీ
శ్రీ పాదంబుల నమ్మిన
వ్యాపారముగల్గువానిఁ బారమతల్లీ॥ 85.

క॥ బొమ్మలతో లేదనుచును
దొమ్మరికూఁతలవచించు దురహంకారుగన్
నెమ్మదిఁ జెప్పుము బొమ్మల
బమ్మమునందున్న కీలు పారమతల్లీ॥ 86.

క॥ బొమ్మల దేవుఁడు లేఁడని
బమ్మంచేయనుచుఁ గైపువట్టినవానిఁ
బొమ్మని బొమ్మయు బమ్మయు
బమ్మమురాయని తెలుపవె పారమతల్లీ॥ 87.

క। ఇది కాదని యదియౌనని
యెడఁదో తలతిక్కలాడు నెడ్డను జల్లీ
యిదియును నదియును నానాఁ
బదరాయని తెల్పవమ్మ పారమతల్లీ॥ 88.

క। గుసగుసలు వోవుబోధల
రొనరొనలను శేరనీకు రూఢిగనెవనిన్
బసగలవానిని వినఁగాఁ
బరిసరింపు కృపారసంబు పారమతల్లీ॥ 89.

క॥ ధనమత్తాంధుని కంజన
మనితరభావ్యంబు దాని నరసియు నీవే
పనిఁబూని చూపులిడుమో
వనజాయతపత్రినేత్రి పారమతల్లీ॥ 90.

క॥ తెలియనివాఁడే యైనను
దెలిసినయట్లేమొ నటనదేలెడువానిన్
బిలిచియుఁ దెలుపవె నీకున్
బలముండిన నిష్టమున్నఁ బారమతల్లీ॥ 91.

క॥ తనకర్థముగాని నుడుల
ననుచును జడతాభరహృదయమ్మున నున్నన్
గని కలదేనొక బోధము
[illegible]నిపడి వినిపింపవమ్మ పారమతల్లీ॥ 92.

క॥ తెలలా చింపిరి చీకిరి
తెలఁప [illegible]
[illegible]
[illegible]

క॥ మొటిగలు తనవారనుచును
జెటికులు పఱవారటంచుఁ జెడిగంటికిఁగా
కొంటిగడ్డము వారగు ద
బ్బఱిలం గాపాడవమ్మ పారమతల్లీ॥ 94.

క॥ నినుసేవించుచు నీకూ
పున సిభూతములఁజూచి పురుషార్థముల౯
ఘనకౌశలమునఁ జూచిన
వనటకుఁదావేది చెప్పుమ పారమతల్లీ॥ 95.

క॥ కలిగినదానం దృప్తియుఁ
బలుకుల నిల్కడయు దివ్యభావము తోడన్
జెలఁగుటయు నున్న నతఁడా
బలభేదియొ కాకయెవఁడు పారమ తల్లీ॥ 96.

క॥ యమునియమాదు లవేలా
పిమలులకం చొక్కయుక్తి వినిపింతురు దే
హమనోగతు లెఱుక పడని
భ్రమలంబడి యక్కటకట పారమతల్లీ॥ 97.

క॥ ఇంగిలిషు చదువకయె కాని
ఫింగీను బెట్టకయె లేదు విత్తము రూపం
బంగనియను వెంగలియా
భంగికి దుఃఖంబు గాదె పారమతల్లీ॥ 98.

క॥ ఎవ రేమన్నను దల్లీ
పవలును రేయియు భజింతుఁ బరమప్రీతిన్
శివసాయుజ్యము కొఱకై
భవబంధము వీడ దల్లి పారమతల్లీ॥ 99.

క. ఏమో యెఱిఁగిన యల్లే
బూమెలఁ దానేర్చి కొన్ని బూతులనాడం
గా మేలగునే నీవా
పామరునకు నచ్చచెప్పు పారమతల్లీ॥ 100.

క. వినుమా సోహం పలుకును
ధనదా సోహమ్మను తన తత్త్వము దెలుపం
జనఁడా యిహపర దూరుని
పనిపట్టంగలడెవండు పారమతల్లీ॥ 101.

క. నీతియు ధర్మము విమలక
ఖ్యాతిగ నీపాదసేవ యనులిఁ భక్తిన్
భూతలమునఁ జేయునెవడు
పాతకములు పొందఁడతఁడు పారమతల్లీ॥ 102

. ఎందును దానై నిండిన
నిండుగ దానుండకున్న యిదియే బోధం
బందగను గంకని పలుకుల
పంచల బోధి ప నమ్మ పారమతల్లీ॥ 103

క. అంతా మొక్కలు యడఁగల
వింతటన నందు నంతయు నపప దెదలో
నా తగిహారము సేసిన
వంతల నిచ్చాంతమేల పారమతల్లీ। 104

క। ఒకగూఢగూఢమురూప మ
హాకవి శ్రీకృష్ణరాయఁడాహ్లాదమునన్
జేకొని చెప్పిన శతకము
ప్రాకటముగ వినుముసతము పారమతల్లీ॥ 105

క. శతకము పారమతల్లిది
సతతము సాలూరివారి చదువది యుంకన్
గతలేలా మాకిల స
ద్వ్రతమిది నీసేవగాదె పారమతల్లీ। 106

క. తప్పులుగల్గిన నన్నున్
దప్పది క్షమియించుటట్టి తప్పులకుప్పల్
చెప్పినఁ జెప్పుము దిద్దియుఁ
బప్పునఁ గాల్వేయ వెఱతుఁ బారమతల్లీ॥ 107

క. ఎవఁడాంగ్లాంధ్రములందును
కవియై గీర్వాణమందుఁ గవియైయున్నాఁ
డవనీసురుఁడు మహాకవి
ప్రవచించున తప్పు లింకఁ బారమతల్లీ॥ 108

క. శతకముచదివిన శతకము
శతకంబేనేర్చి చదువఁ జాలిన శతకం
బితరము లేలాశతక
ప్రశస్త్యము నీశతకమె పారమతల్లీ॥ 109

గద్య:- ఈ పారమతల్లిశతకము గౌతమగోత్ర కాశీభట్ట కృష్ణరాయశాస్త్రివర్య మహాకవి బిరుదధుర్య వాఙ్మాధుర్య కవితాగ్రంధములనొకంపు

—:ఓమ్ తత్ సత్ బ్రహ్మార్పణమస్తు:—